# శనివారంపూట

## "పాండు & రుక్కు"

నా పుటకలకీ పూరొచ్చారు మా నాన్నగారు. ఈ పందొమ్మిది సంవత్సరాలనుంచి ట్రాన్సుఫర్ అనేముక్కలేదు కాని ఉన్నట్లుండి ఆరోజు ట్రాన్సుఫర్ ఆర్డర్ వచ్చేసరికి దాన్ని అలాగే చేతిలో పుచ్చుకొని కుర్చీలో కూలబడ్డారు

మానాన్నగారు మా అమ్మకు కూడా యిష్టంలేదు ఈ ఊరు వదలటం. కాని తప్పుతుందా. తెల్లవారుజామున పెట్టుకున్నాం ప్రయాణం.

నేనూ వెళ్ళాలిగామరి అందుకని స్నేహితులందరకు వీడ్కోలు నిచ్చి ఇంటికి చేరా. తెల్లవారుకట్ల లేవటానికి వీలుగాఉండేందుకు గాను, భోంచేసి త్వరగా పడుకున్నా.

తెల్లవారుజామునే స్టేషన్ [illegible] చేరాం రైలు కరెక్టుటైముకు రావటంమూలాన ఎక్కువసేపు స్టేషన్‌లో వేచియుండవలసిన అవసరంలేకపోయింది రెండురోజుల తరువాత మా గమ్యస్థానం చేరుకున్నాం.

ఊరు కొత్తగాబట్టి ఆరోజు సాయంత్రం ఊరు చూచుటకు బయలుదేరా. కొంత దూరము పోయాక, అక్కడ ఒకమ్మాయి రోడ్డు మీద ఆడుకొంటున్నది. ఇంతలోకి వాళ్ళమ్మనుకుంటా, వాకిట్లోకి వచ్చింది, "ఎక్కడున్నావే పద్మా" అంటూ పద్మ వాళ్లమ్మ వద్దకు పరుగెత్తింది వాళ్ళమ్మ ఏదో అంది పద్మ నన్ను చూపించింది ప్రశ్నార్థకంగా. వాళ్ళమ్మ "ఆఁ" అంది నాకు వినబడేటట్లు పద్మ లోపలకు పరుగెత్తింది ఆమె గబగబ లోనికి వెళ్ళింది. నాకేమీ అర్థంకాలేదు. ఇంటికి తిరిగి వచ్చా.

మా అమ్మకు జ్వరంవచ్చింది. రెండురోజులయినా తగ్గలేదు. మా నాన్నగారు ఆఫీసుపనిమీద ఊరికి వెళ్తూ కొత్త యిల్లు కనిపెట్టుకొని ఉండమన్నారు. నేను డాక్టరు వద్దకు వెళ్తే ఏవో మందులు వ్రాసి [illegible]యివి సాయంత్రానికి యింటికి [illegible] ఉంచండి నేనువచ్చి చూస్తా" [illegible]న్నడు నేను యింటికివచ్చి డబ్బు తీసుకొని బజారుకు వెళ్తుంటే "ఓరేయి పాండు! మరచిపోయేవు. యివాళ శనివారం సాయంత్రం పూజకు అరటిపళ్ళు తీసుకొనిరా!" అంది మా నాయనమ్మ

బజారుకువెళ్ళి మందులు అరటి పళ్లు కొనుక్కొని వస్తున్నా. దారిలో మొన్నటి పిల్ల ఏడుస్తూ కనిపించింది. అసలు స్వతహాగా నాకు పిల్లలంటే మహా ప్రేమ. వాళ్ళేడుస్తుంటే నేను చూడలేను. నా హృదయం కరగిపోతుంది. అందువల్ల యింట్లో తమ్మాయిలను, చెల్లాయిలను కిందకి దింపేవాడినికాను అప్పుడప్పుడు నేను పిల్లలతో ఉంటే, మా అమ్మ "ఇంకా కాలేజీకి పోవేరా వెధవా" అంటూ కసరినరోజులు లేకపోలేదు అందుకని పద్మ ఏడుస్తుంటే


రు 1000 బహుమానం
లెప్రసర్ క్యూర్
(రిజిస్టర్డు)
కుష్ఠు, బొల్లి, సుఖరోగాదులకు గ్యారంటీ చికిత్స
అన్ని భాషలలోను కేటలాగు ఉచితం
లక్ష్మీ అండ్ కో
(రిజిస్టర్డు)
H O వాల్తేరు. ఆర్. యస్.
బ్రాంచీలు:
2/135 బ్రాడ్వే మదరాసు.
గాంధినగర్. విజయవాడ
కటక్. సికింద్రాబాదు.
రాజమండ్రి etc

నాకు అదేమిటోగా అనిపించింది. "ఎందుకు పద్మా! ఏడుస్తున్నావ్?" అనిఅన్నా ఆ అమ్మాయి యింకా ఎక్కువగా ఏడ్వటం సాగించింది ఏడ్చేవాళ్లని ఓదారుస్తుంటే యింకా ఎక్కువగా ఏడుస్తారని విన్నా. అందుకని నే నేమీ అనుకోకుండా "ఎందుకు పద్మా! ఏడుస్తున్నావ్" అంటూ దగ్గరకు వెళ్లా ఆ అమ్మాయి మరీ ఏడ్వ సాగింది నాకు ఏమీ తోచలా. "ఎవరయినా కొట్టారా!" అని ప్రశ్నించా మాట్లాడ లేదు. "అమ్మ కోప్పడిందా" అన్నా. సమాధానం లేదు. "చీమలుగాని, ఏమయినా కుట్టాయా?" అని అడిగా నోరు కదల్చలేదు ఒ... ఏడుపు "ఏదయినా, అ... నాన్న కొనిపెట్టలేదా" అని ఆప్యాయంగా అడిగా. ఏడుపే దానికి సమాధానం. నాకు విసుగెత్తింది. ఎన్ని ప్రశ్నలువేసినా సమాధానం లేదు. దగ్గరకువెళ్లి కళ్లనీళ్లు తుడిచి బుజ్జగించపోతే కొద్దిగా దూరంగా జరిగింది నా కేమీ అంతుపట్ట లేదు. "నీ కేమయినా తింటానికి కావాలా?" అని అన్నా ఏమీ మాట్లాడలా "మౌనం అర్ధాంగీకారం" అని ఎక్కడో విన్నట్లు జ్ఞాపకం అందుకని అరటిపండొకటితీసి "ఇదుగో తీసుకో" అని యివ్వబోయా ఇంక ఆ అమ్మాయి అచ్చటుండలేదు పరుగెత్తసాగింది నేను "పాపా! ...యిదుగో అరటిపండు తీసుకో!" అం...ఆ అమ్మాయి వెంట పరుగెత్తా

నేను ఆ అమ్మాయిని పట్టుకోవాలని ఎంతో ప్రయత్నించా. కాని నేను ఆ అమ్మాయిని పట్టుకోలేకపోయాను. రోడ్డువెంట ఇద్దరం పరుగెత్తుతున్నాం ముందు ఏడుస్తూ పద్మ తరువాత అరటి పండు అందిస్తూ నేను. కొంత దూరం ఈవిధంగా పరుగెత్తాం. కాసేపటిక ఆ అమ్మాయిని ఎవరో పట్టుకొని "ఏమిటమ్మాయి ఎందుకు పరుగెత్తుతూ ఏడుస్తున్నావు" అని అడిగారు ఆ ప్రశ్నకు సమాధానం నేను గంట సేపటినుంచి ప్రయత్నించినా దొరకలేదు నాకు యిప్పటికయినా లభిస్తుందేమోనని పద్మపంక ఆశగా చూచా నా ఆశలు నెరవేరాయి. కాని నేను ఆ అమ్మాయిని ఆ ప్రశ్న ఎందుకువేశానా అనుకొన్నా. నాదారిన నేను పోయినట్లయితే బాగుండేదనుకొన్నా.

"నన్ను ఎత్తుకొని వెళ్లటానికి చూస్తున్నాడు" అంది.

ఆ అమ్మాయి నోటివెంట ఆ కలుకులు రావటమేమిటి, నేను "హా పరమేశ్వరా! నేను పిల్లలను ఎత్తుకుపోయేవాడినా' అని అనుకోవడమేమిటి, నావీపుమీద దరువు ప్రారంభించటమేమిటి అన్ని క్షణ కాలంలో జరిగాయి పెద్దపెద్ద గుద్దులు గుద్దుతున్న శబ్దం నాకు వినబడింది కాసేపు "యిది నా వీపుమీదేనా" అని సందేహం కలిగింది. "వెధవా! పిల్లను పట్టుకుపోవటానికి వచ్చా!" అంటూ ఎవరో గుండెలో పొడిచాడు నేను

(42-వ పేజీ చూడండి)

శ్రీ అంబాళ్
ఆఫీసరస్ నస్యము


తులము టిన్నులలో అన్నిచోట్ల దొరుకును
శ్రీ అంబాళ్ అండు కంపెనీ,
తపాలు పెట్టె నెం 8 మదరాసు

విచిత్రంగా వుంటాయి మే, సెప్టెంబర్ నెలల మధ్య గూళ్లు కట్టుకుంటాయి పంటచేలకు దగ్గిరగా వుండే ఈత, ఖర్జూరం, మొదలైన చెట్లపై గూళ్లు కడతాయి. పక్క అంచులు పదునుగా ఉండే ఒక రకమైన పచ్చికను, వరి ఈనెలను ఉపయోగిస్తాయి గూడు దట్టంగా, పొడుగ్గా వుంటుంది దాన్ని కొమ్మకు తలకిందులుగా వేలాడదీస్తాయి. గూటిలో గుడ్లుపెట్టే స్థలంమీద కొద్దిగా బురదకూడా ఉంచుతాయి గూటిలోకి పోదు గాటి ఇరుకుదోవ వుంటుంది మగ గిజిగాడే ఎక్కువగా గూడు నిర్మాణంలో పనిచేస్తుంది గూడు పూర్తి కావచ్చే సమయంలో ఆడపక్షి వచ్చి తనిఖీ చేస్తుంది ఇల్లు నచ్చినట్లయితే ఆడపక్షి మగపక్షిని భర్తగా ఒప్పుకుంటుంది ఆ తరవాత ఆడపక్షి గూడు లోపలి భాగం తనే పూర్తిచేస్తుంది తరవాత గుడ్లు పెడుతుంది మొదటిభార్య గుడ్లను పొదుగుతుండగా మగపక్షి ఆపక్కనే ఇంకోగూడు కట్టడం ప్రారంభిస్తుంది దాన్ని ఇంకొక ఆడపక్షి కిస్తుంది ఈవిధంగా ఒక మగపక్షికి రెండుమూడు, ఇంకా ఎక్కువకూడా భార్యలు వుంటాయి అందరికీ అన్ని గూళ్లూ తనే కట్టియిస్తుంది తడవకు రెండునుండి నాలుగు వరకూ గుడ్లు పెట్టబడతాయి గుడ్లు తెల్లనివి ఆడపక్షిదే పొదగటం, పిల్లలను పోషించటం వగైరా బాధ్యత.


# శనివారంపూట

(40 వ పేజీ తరువాయి)

ఏదో చెప్పబోయాకాని ఎవరో నా నోరుమూసి తలవంచి మంచి గుద్దులు రెండుగుద్దాడు నాకప్పుడు జ్ఞాపకంవచ్చింది ఈ మధ్య పదిహేను యిరవయి రోజులనుంచి ఊళ్లో ఒకటే అలజడిగాఉంది పిల్లలను పట్టుకుపోతున్నారట పిల్లలకు అరటిపళ్లు మొదలయిన పండ్లలో మత్తుపదార్థాలు కలిపి, పిల్లలకిచ్చి, మత్తుతో పడిపోగానే, గోతంలోకట్టి తీసుకుపోతున్నారుట అందుకని పిల్లల్ని ఎవరూ బయటకు పంపటంలేదు. యితరులు ఏదయినా పళ్లు, గిల్లూయిస్తే తీసుకోవద్దని, ఒకవేళ యివ్వవస్తే పరుగెత్తి తెలిసినవాళ్ళతో చెప్పమని తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు పిల్లలను యివన్నీ క్షణంలో జ్ఞాపకంవచ్చాయి అందరు నా జేబులు వెదికి మందులు బయటకు తీశారు "యింకేం సందేహంలేదు జేబుల్లో మందులు చేతిలో అరటిపండ్లు యింతవరకు ఎంతమందిని పట్టావురా! దౌర్భాగ్యుడ! నీకాలం సమీపించిందిలే" "అని అమ్మా యివంక తిరిగి "ఈ అమ్మాయి అదృష్టవంతురాలు యింకా యితనివలలో పడలే" అంటూ రెండుపోట్లు పొడిచాడు ఒకాయన నన్ను - అబ్బ - అబ్బ (చెప్పుకుంటే సిగ్గుచేటు) - ఎంత నొప్పి! ఎంత నొప్పి! నాకేమి చెయ్యాలో తోచలేదు నేనేదో వారించబోయాను "యింకా ఏదో కూస్తావేమిరా గాడిదా" అని మళ్లా. అబ్బ.. అబ్బ. చచ్చాన్రా బాబు యింతలోకే ఎవరో ఒక మహానుభావుడు "యింకా చూస్తున్నారే చల్లగా అయ్యగారిని పోలీస్‌స్టేషన్‌కి తీసుకు పదండి" అన్నాడు

అదేసమయంలో "ఏమిటే పద్మా! యిదంతా" అంటూ పద్మ తల్లి సమూహంలోనికి ప్రవేసించింది నాకంటికావిడ ఒక దేవతలా అగుపించింది ఆవిడైనా ఏదయినా చెప్పతుందేమోనని ఆశ కలిగింది. ఆవిడ నా అవతారం చూచింది జుట్టంతా రేగివుంది. మొఖమంతా చెమటలుకార్తున్నది చొక్కా చినిగిపోయింది. (కొత్తచొక్కా పాపం!! దాని ఖర్మ) ఆవిడకు ఏమీతోచలే దల్లేఉన్నది నా దగ్గరకు వచ్చి "క్షమించునాయనా యింత జరుగుతుందనుకోలేదు మా అమ్మాయి ప్రొద్దుటనుంచి సాయంత్రంవరకు రోడ్డుమీదే ఉంటుంది ఈ మధ్య పిల్లలను పట్టుకుపోతున్నారని పేపర్లోకూడా పడ్తున్నది. పిల్లలకి పళ్లుగిల్లూయిచ్చి మోసం చేస్తున్నారట నీకేమీ ఎవరయినాయిస్తే తిన

ఖరీదు రు 15/-లకు తగ్గింపబడినది



పోస్టేజి ప్యాకింగు రు 5/లు అదనం
కొత్త నాజూకు మాడల్ చాలకాలం వుండును
పోడిమిగలది చౌక
"కార్‌బైడ్ గాస్‌లైట్"
ప్రకాశవంతమైన వెలుతురునిచ్చును
ఈ తగ్గింపుధర 15 రోజులకు మాత్రమే
GLOBE WATCH CO
(A W) P Box 6843, Calcutta 7

వద్దనిచెప్పా. ఎంతచెప్పినా రోడ్డు మీదనుంచి కదలిరాకపోతే నిన్ను చూపించి "పట్టుకు వెళ్తాడు జాగ్రత్త "అనిచెప్పా అదే యింత వరకు తీసుకువచ్చింది" అంటూ జాలిగా రెండు అశ్రుబిందువులు రాల్చింది. వానకురిసి వెలసినట్లనిపించింది.

నాకాసమయంలో నవ్వాలో ఏడవ్వాలో అర్థంకాలేదు. జనంలో అలజడి బయలుదేరింది ఇందాక గుండెల్లో పొడిచినతనువచ్చి నా చొక్కా సవరించాడు ఇంకొకడు నా జుట్టు సరిచేశాడు ఒక ముసలమ్మవచ్చి "ఎంతఖర్మపట్టిందినాయనా శనివారంపూట ప్రొద్దున్నే ఎవరిముఖం చూచావో" అంటూ నాముఖం తుడిచింది ఇంతలో ఎవరో సోడా తిసుకువచ్చి నాముఖం కడిగారు మరెవరో కాఫీ తీసుకు వచ్చారు. కొంతమంది నావళ్ళు వత్తారు నన్ను రిక్షా ఎక్కించారు ఇంతవరకు నా ప్రయత్నం ఏమాత్రం లేకుండా జరిగిపోయింది రిక్షా ఎక్కి వెనక్కి చూఛా. పద్మ హృదయంలో చిన్న చిన్న భయాలులేచి నాయల్లేఉంది. వాళ్ళమ్మ కొంగు వెనకాలుండి పొంచి పొంచి చూస్తున్నది పద్మ "అయితే అమ్మా! ఈ అబ్బాయి పిల్లలను పట్టుకు వెళ్లేవాడుటే" అని అడిగింది అమాయకంగా అంతా నవ్వారు. వాళ్ళమ్మ "పిల్లలను పట్టకు వెళ్లేవాడు కాదే. మీ అన్నయ్య తెలిసిందా" అంది. పద్మ "అయితే అన్నయ్యా! నాకు అరటి పండిస్తావా" అని అడిగింది. అంతా గొల్లుమన్నారు "సాయంత్రం యిస్తాలే" అన్నా నేను అనుకోకుండా నేను వెళ్ళబోతుండగా జనం అంతా కలిసి "విచారిస్తున్నాం! క్షమించండి" అన్నారు

"ఎంత విచారిస్తే ఏం లాభం, శనివారంపూట అనవసరంగా వీపు గజం ఎత్తున వాచిపోయిందే" అన్నా.

"ఏమిట్రా గజంఎత్తున వాచిపోయింది. లేలే టైమ్ అవుతుంది. త్వరగా పోవాలి. ఈబండి తప్పితే సాయంత్రం వరకు యిక్కడే ఉండాలి" అంటూ కేకలేసింది మా అమ్మ.

చుట్టూచూచా రిక్షాలేదు, జనం లేదు నేను మాత్రం పక్కమీదున్నా గడియారం వంకచూచేసరికి రెండున్నరయింది యిదంతా కలేనా-అరెరె" అనుకుంటూ మొఖం తోముకోవటానికి బయలుదేరా—

★

## కొత్త బొమ్మరిల్లు సీరియల్

## హకల్ బెరీఫిన్

★

మార్క్ట్వేన్ రచించిన "హాకల్ బెరీఫిన్" నవల అనువాదం 23-1-52 నుండి మా సచిత్ర వారపత్రికలో సీరియల్ గా ప్రకటిస్తున్నాము సుమారు ఏడాది కిందట మా పత్రికలో సీరియల్ గా ప్రకటితమైన "టామ్‌సాయర్"కు ఈ కొత్తనవల తరవాత కథ ఇందులో హాకల్ బెరీ ఫిన్ కథానాయకుడు, టామ్‌సాయర్ ఉపపాత్రమాత్రమే మార్క్‌ట్వేన్ రచన మా పాఠకులకు బాగా పరిచితమైనదే కనుక "హాకల్ బెరీ ఫిన్" ప్రాశస్త్యాన్ని గూర్చి వేరే చెప్పనవసరం లేదు. అతని నవలలన్నిటిలోకీ ఇదే అగ్రగణ్యమని విమర్శకులందరి అభిప్రాయము.

—సంపాదకుడు.